01ATP25_01ATP25.qxd 25-05-2024 PM 10:27 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 26 మే 2024 పేజీలు : 04

- రాష్ట్రంలో 164 అసెంబ్లీ సీట్లు గెలవబోతున్నాం..
- జిల్లాలో 14 అసెంబ్లీ, రెండు ఎంపి సీట్లు గెలవబోతున్నాం..
- పందాల కాస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లారా మీ నాయకుల మాటలు నమ్మి మీ డబ్బులు పోగొట్టు కోవద్దని కోరుతున్నాం..!
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెల్లడి

రాష్ట్రంలో వార్ వన్‌సైడ్..

అది వైఎస్ఆర్‌సిపి వైపే..!

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, పక్కన ఎంపి గోరంట్ల మాధవ్ తదితరులు

అనంతపురం, మే 25 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో వార్ వన్‌సైడ్ అది వైఎస్ఆర్‌సిపి వైపే ఉందని, రాష్ట్రంలో 164 సీట్లు వైసిపి గెలవబోతుందని, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం అనంతపురంలో ఎంపి గోరంట్ల మాధవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. పందెం కోళ్లు ప్రజా తీర్పును జూదంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రంలో ఎన్నికలు జరిగింది తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్ పార్టీ మధ్య కాదు, విశ్వసనీయత, మోసానికి మధ్య జరిగిన ఈ ఎన్నికల్లో అంతిమ విజయం విశ్వసనీయతదే. ప్రజలు విశ్వసనీయతకే పట్టం కట్టారు. జిల్లాలో 14 అసెంబ్లీ సీట్లు, రెండు ఎంపి సీట్లు గెలవబోతున్నాం. హిందూపురంలో బాలకృష్ణ కూడా జెండా పీకేసి చావ చుట్టేశారు. కుప్పంలో చంద్రబాబు, పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ఓడిపోతున్నారు అని ఆయన జోష్యంచెప్పారు. టిడిపి జూదగాళ్లు కొత్త డ్రామాకు తెర తీశారు అని, తెలుగుదేశం పార్టీ గెలవబోతోందంటూ హైప్ క్రియేట్ చేస్తూ తెలుగుదేశం పార్టీ చోటా మోటా నాయకులు ఆశలు కల్పించి వారితో అప్పులు చేయించి పందేలు కట్టేలా టిడిపి నేతలు, అభ్యర్థులు చేయిస్తున్నారు అని ఆయన విమర్శించారు. వైఎస్ఆర్‌సిపి తరపున పందేలు కడుతోంది కూడా ఓడిపోతున్న టిడిపి పార్టీ అభ్యర్థులే. ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులు సంపాదించుకునేందుకు వారే పందేలు కడుతున్నారు అని ఆయన వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ గెలవబోతోందంటూ ప్రచారం చేస్తూ పాము తన గుడ్లను తానే మింగినట్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సొమ్మును కాజేసేందుకు వారి అభ్యర్థులు కుట్ర పన్నారు అని ఆయన ఆరోపించారు. అమరావతిలో పెట్టుబడులు పెడితే మంచి రిటర్న్ వస్తాయంటూ స్వయంగా చంద్రబాబు మాట్లాడినట్లు ఆడియో కూడా వైరల్ అయింది అని చెప్పారు. సంక్షేమ పథకాలకు మద్దతుగా, ప్రభుత్వం చేసిన సాయానికి మద్దతుగా ఓటింగ్ జరిగింది. రాష్ట్రంలో జగన్‌ప్రభంజనం నడిచింది. చరిత్ర సృష్టించబోతున్నాం అన్నారు. జగన్ వైనాట్ 175 అనేది అంత ఆషామాసీగా చెప్పలేదు అన్ని ప్రాంతాలు సిద్ధం చేసుకునే మాట్లాడారన్నారు. మోఓసం కుట్ర మేనేజ్‌మెంట్‌తోనే ఎన్నికల్లో కనీసం పోటీ ఇవ్వగలమనే బిజెపితో జతకట్టాడు. అందులో భాగంగానే ఎన్నికల కమిషన్‌ను తమ చెప్పు చేతల్లో పెట్టుకుని తమకు నచ్చిన అధికారులను ఎన్నికల్లో వేయించుకున్నారు. వారు ఎక్కడైతే అధికారులను వేసుకున్నారో అక్కడ మాత్రమే గొడవలు జరిగాయి. గెలుస్తామనే ఆశ చంద్రబాబుకు ఎప్పుడూ లేదు. అందుకోసమే ప్రతి జిల్లాలోనూ మూడు, నాలుగు సీట్లు అమ్ముకున్నాడు అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. టిడిపి కార్యకర్తలారా మీ డబ్బులను పోగొట్టుకోవద్దని కోరుతున్నాం.. అన్నారు. జూదం నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లారా మీ నాయకుల మాటలు నమ్మి మీ డబ్బు పోగొట్టుకోవద్దని కోరుతున్నామన్నారు. గెలిచేది మ ఏమే.. పోయిన ఎన్నికల్లో దెబ్బతిన్నారు. మరి ఈ సారి కూడా దెబ్బతిని మీ కుటుంబాలు ఇబ్బందులపాలు చేసుకోవద్ద అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. జూన్ 4వ తేది వరకు టిడిపి కార్యకర్తలు ఎంజాయ్ చేయండి, వస్తున్నాం వస్తున్నాం.. అంటూ కలకనండి, ఆ కలలోనే బతకండి, 4వ తేది మధ్యాహ్నం 12 గంటలకు నేలమీదకు దిగిరండి, అప్పుడు వాస్తవంలో జగన్ గెలవబోతున్నాడు అని ఆయన వ్యాఖ్యానించారు. ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ.. ఎన్నికలు పోలింగ్ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 152కుపైగా ఎమ్మెల్యే స్థానాలు,

మిగతా 3లో...

నెగ్గేది మేమే..తగ్గేదేలేదే..!

- చైతన్యం..ఆశావహం..!
- ఎవరి అంచనాలు వారివే..!
- ఎవరి ధీమా వారిదే..!

తాడిపత్రి, మే 25, ప్రభాతవార్తత

రెండు నెలలకు పైగా క్రమించిన రాజకీయ శ్రేణులందరూ ఓట్ల లెక్కింపు కోసం రోజులు లెక్కేసుకుంటున్నారు. ఈ నెల 13న పోలింగ్ నిర్వహణ పూర్తయినప్పటి నుంచి ఏ వీధిలో చూసినా, ఏ టీకొట్టు వద్ద చూసినా, ఏ నేత నోట విన్నా, ఏ కార్యకర్త మాట్లాడినా ఓటర్ల చైతన్యం పైనే చర్చ నడుస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలింగ్ శాతం అనూహ్యంగా పెరగడంతో అనుకూల, ప్రతికూల పరిస్థితులు ఎవరికంటూ లెక్కలేసుకోవడంలో తలమునకలయ్యారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నడూ లేనివిధంగా గంటల తరబడి వరుసలో నిలబడి ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవడంతో 83.05% మేరకు ఓట్లు పోలయ్యాయి. తాడిపత్రి నియోజకవర్గ చరిత్రలో ఈ స్థాయిలో పోలింగ్ శాతం నమోదవడం ఇదే ప్రథమం. 2014లో 79.64 %, 2019లో 81.04%, 2024లో 83.05 % నమోదవడం విశేషం.

- ఎవరి ధీమా వారిదే..!

ఎన్నికల యుద్ధం ముగిసింది.ఓటరు తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు రానున్న నేపథ్యంలో అటు అభ్యర్థుల్లోనూ, ఇటు పార్టీ శ్రేణుల్లోనూ ఉత్కంఠత నెలకొంది. పోలింగ్ కేంద్రాల వారీగా పోలైన ఓట్లు, గతంలో పోలైన ఓట్లు, ఇప్పుడు కలిసొచ్చే అంశాలు, ఏఏ కేంద్రాల పరిధిలో ఎవరికి ఎన్ని అనుకూలంగా పడ్డాయి, మహిళలు, వృద్ధులు ఎటువైపు మొగ్గు చూపి ఉంటారు..ఇలా కూడికలు తీసివేతలతో లెక్కలేసుకుంటున్నారు. ఎవరి అంచనాలతో వారు, ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేసుకుంటున్నారు.

- గత రెండు పర్యాయాల్లో పెద్దవడుగూరు మండలం వైకాపాకు 2014లో 1,825, 2019లో 6,209 ఓట్ల ఆధిక్యతను ఇవ్వగా ఈ సారి 6,700కు తక్కువ కాకుండా మెజారిటీనిస్తుందని వైకాపా నాయకులు అంచనా వేస్తున్నారు. మొత్తం పోలైన 33,699 ఓట్లలో రైతులు, మహిళలు, సంక్షేమ పథకాల లబ్ధిదారులకు చెందిన 20% ఓట్లు (6,739) అధికంగా తమకే పోలయ్యాయని వైకాపా నాయకులు చెబుతుండగా, ఈ సారి అంతలేదని 1,500 మెజారిటీ వైకాపాకు వస్తే గొప్పేనని తెదేపా నాయకులు లెక్కలేస్తున్నారు.

- గత రెండు పర్యాయాల్లో 2014లో తెదేపాకు 2,082(6.64%), 2019లో వైకాపాకు 2,642(7.29%) ఓట్ల ఆధిక్యతను ఇచ్చిన యాడికి మండలం ఈ సారి రెండు ప్రధాన పార్టీలకు పోలయ్యే దాదాపు 35,986 ఓట్లలో కనీసం 3,238(9%) ఓట్ల ఆధిక్యతను సాధిస్తామని వైకాపా నాయకులు చెబుతుండగా..ఆ ఓట్లలో 2,519(7%) ఓట్ల ఆధిక్యతను తామే సాధిస్తామని తెదేపా నాయకులు చర్చించుకుంటున్నారు.

- పెద్దపప్పూరు మండలం 2014లో తెదేపాకు 3,639(17%) ఓట్ల ఆధిక్యతను, 2019లో వైకాపాకు 295(1.3%) ఓట్ల ఆధిక్యతను ఇవ్వగా ఈ సారి 1,000 ఓట్లు(4%) ఆధిక్యత తమదని వైకాపా, కాదు 1,400 ఓట్ల (5.73%) ఆధిక్యత తమదని తెదేపా లెక్కలేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

- తాడిపత్రి రూరల్ మండలంలో 2014లో 5,930(17%) ఆధిక్యత, 2019లో 54(0.14%) ఆధిక్యత తెదేపాకు రాగా ఈ సారి 3,530 (8.66%) ఓట్ల ఆధిక్యత వస్తుందని తెదేపా నాయకులు వాదిస్తున్నారు.కానీ ఈ సారి ఆ స్థాయి ఆధిక్యత రాదని, దాన్ని 1,850(4.5%) ఆధిక్యతకు తగ్గిస్తామని వైకాపా నాయకులు లెక్కలేస్తున్నారు.

- గెలుపోటముల్లో కీలక పాత్ర పోషించే తాడిపత్రి పట్టణం 2014లో 11,153(20.2%) ఓట్ల ఆధిక్యతను, 2019లో 1,585(2.88%) ఓట్ల ఆధిక్యతను తెదేపాకు ఇచ్చిందని, 2024లో 10 వేల(15.74%) ఆధిక్యతను సాధిస్తామని తెదేపా నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో తమకంటూ మెజారిటీ ఓటర్లున్న రెడ్డి, ముస్లిం, క్రిస్టియన్, వైశ్య సామాజిక వర్గాల మద్దతుతో పాటు అన్ని వర్గాలకు చెందిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల నుంచి మద్దతు బాగా లభించే అవకాశముందని, ఈ సారి తెదేపా మెజారిటీ 1,800(2.83%)కు తగ్గడమా, లేక మాకే 2,600(4%) ఆధిక్యత రావడమా అనేది జరిగే ఆస్కారం ఉందని వైకాపా వర్గాలు అంటున్నాయి.

ఆ లెక్కన 13 వేల ఆధిక్యతతో నెగ్గేది మేమేనని వైకాపా నాయకులు ధీమా వ్యక్తం చేస్తుండగా, అదేమి లేదు తమ పార్టీకి 15 వేల ఓట్ల ఆధిక్యత కంటే తగ్గేదే లేదని తెదేపా నాయకులు అంచనాలు వేస్తున్నారు. ఎవరికి ఆధిక్యత, ఎంత అనేది వచ్చే నెల 4న ఈవీఎంలు తేల్చనున్నాయి.

కౌంటింగ్ కోసం పకడ్బంధీ చర్యలు

-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ - జిల్లా ఎస్‌పి గౌతమిశాలి

కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 25 ప్రభాతవార్త

ఎన్నికల కమీషన్ మార్గనిర్దేశకాల ప్రకారం సాధారణ ఎన్నికల కౌంటింగ్ కోసం పకడ్బంధీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియులో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలు, భద్రతా చర్యలను జిల్లా ఎస్‌పి గౌతమిశాలితో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కోసం ఏర్పాట్లు అన్ని ముందస్తుగానే పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అధికారులు, అభ్యర్థులు, ఏజెంట్లు వెళ్లేందుకు బ్యారీ కేడింగ్ చేపట్టాలన్నారు. జెఎన్‌టియులో అవసరమైన చోట సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేయాలని, వాటి ఫీడింగ్ అంతా పోలీసు కంట్రోల్ రూములో వచ్చేలా చూడాలని, జిల్లా ఎస్‌పి అక్కడి నుండి మానిటర్ చేస్తారన్నారు. కౌంటింగ్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లు అన్నీ వెంటనే మొదలు పెట్టి పక్కాగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో టేబుల్స్, కుర్చీలు ఏర్పాటు, కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్లకు సీటింగ్ ఏర్పాటు, ఏజెంట్లకు కూర్చునేందుకు ఏర్పాట్లు, టవర్ ఏసిల ఏర్పాట్లు సకాలంలో చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఎవరు సెల్‌ఫోన్స్, సిగరెట్ ప్యాకెట్లు, అగ్గిపెట్టెలు లాంటివి తీసుకెళ్లకుండా చేకింగ్ చేయాలన్నారు. ఆల్కాహాల్ బ్రీత్ చెకింగ్ కూడా పరిశీలించాలన్నారు. ఐడి కార్డు లేకుండా ఎవరిని అనుమతించరాదని, వాహనాల అనుమతి కూడా తనిఖీ చేయాలని ఆదేశించారు. క్యాండిడేట్, ఎలక్షన్ ఏజెంట్ రూముకు అభ్యర్థులు ఎప్పుడైనా రావచ్చని, ఏజెంట్లకు షిఫ్టుల వారిగా ఐడి కార్డులు కేటాయించడం జరిగిందని, వారు వారికి కేటాయించిన షిఫ్టులలోనే ఎలక్షన్ ఏజెంట్ రూమ్‌ను విజిట్ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి గౌతమిశాలి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టడం చేయాలన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటింగ్ కోసం కూడా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. జెఎన్‌టియు ప్రధాన ద్వారం వద్ద బందోబస్తు పటిష్టంగా కొనసాగించాలని 24/7 బందోబస్తు నిర్వహించాలన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. కౌంటింగ్ కోసం భద్రత, బ్యారికేడింగ్ ఏర్పాట్లు ముందుస్తుగానే పూర్తి చేయాలని, నిరంతరం నిఘా వుంచాలన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, అడిషనల్ ఎస్‌పి లక్ష్మినారాయణరెడ్డి, నోడల్ అధికారులు అప్పాజీ, ఓబుల్‌రెడ్డి, గురుస్వామిశెట్టి, డిఎస్‌పి మునిరాజు, సిఐలు రెడ్డప్ప, ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తుత్తి ఉపాధి పనులు..!

- కూలీల బిల్లులో వాటాలు..! - ఓబులనాయనిపల్లిలో ఉపాధి సిబ్బంది ఉపాధి కూలీలు

గతంలో చేసిన పనికి మెరుగులు దిద్దుతున్న ఉపాధి కూలీలు

పీర్లగోరి ప్రాంతంలో ఆరు సార్లు బిల్లు చేసుకున్న ఉపాధిహామీ గుంత ఇదే..

ధర్మవరం, మే 25 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు పేద రైతులకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో వ్యయప్రయాసాలకు ఓర్చి ఉపాధి హామీ పథకం అమలు చేస్తుంటే.. కొందరు ఉపాధి సిబ్బంది నిర్వాకంతో ఉపాధి నిధులు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ధర్మవరం మండలంలోని ఓబుళనాయుని పల్లి గ్రామంలో పీర్లగోరి ప్రాంతంలో గతంలో నిర్వహించిన ఉపాధి పనులను మళ్లీ మళ్లీ పనులు నిర్వహించినట్లు ఇప్పటికి దాదాపు ఆరుసార్లకు పైగా బిల్లులు చేసుకున్నారని అందుకు తగ్గ ఆధారాలు కూడా తమ వద్ద ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇదే గ్రామంలో ఉపాధి కూలీలకు చాలా మందికి ఈ ఉపాధిహామీ పథకం ద్వారా ఉపాధి దొరుకుతోందని అది సంతోషకరమైన విషయం అయినప్పటికీ ఈ ఉపాధి క ఊలీలను ఆసరా చేసుకుని మండల ఏపిఓతోపాటు కొందరు ఉపాధి సిబ్బంది కొన్ని అక్రమాలకు పాల్పడుతున్నారన్నారని గ్రామస్తులంటున్నారు.

గతంలో నిర్వహించిన ఉపాధి పనులను పైపై మెరుగులు దిద్ది రెండవసారి, మూడోసారి, ఆరోసారి కూడా బిల్లులు చేసుకున్నట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులు ఎవరు పర్యవేక్షణకు వెళ్లకపోవడంతో ఉపాధి సిబ్బంది తమ అక్రమాలకు తెరలేపి విరివిగా బిల్లులు చేసుకుంటున్నారని ఓబుళనాయునిపల్లికి చెందిన ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా తమకు మస్టర్ వేసి బిల్లు పెట్టేందుకు డబ్బులు కూడా వసూలు చేస్తున్నారని ఆరోపించారు.గ్రామంలో దాదాపు 240 మందికిపైగా ఉపాధి కూలీలు పని చేస్తున్నారని ఎవరు బిల్లు పెట్టించుకోవాలన్నారు. వారు 200 రూపాయలు డబ్బులు ఇవ్వందే బిల్లు పెట్టించరని గ్రామస్తులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు క్షే త్రస్థాయిలో ఉపాధి హామీ పనులను పరిశీలించి విచారణ చేపడితే వాస్తవాలు వెల్లడి అవుతాయని గ్రామస్తులు తమ ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీలకు ఉపాధి కల్పించడం మాట దేవుడెరుగు ఉపాధి సిబ్బంది ఉపాధికి ఢోకా లేకుండా ఉపాధి పనులు జరిగిపోతున్నాయని గతంలో స్థానిక శాసనస భ్యులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చొరవతో ఉపాధి కూలీలకు ఎటువంటి లంచం లేకుండా ఉపాధి బిల్లులు అందేవని ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉ న్నందున ఉపాధి అధికారులకు అడిగే వారు లేక ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని కొందరు గ్రామస్తులు ఉపాధి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపించాలని ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించి కూలీలకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఓబుళ నాయిని పల్లి గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై సత్యసాయి జిల్లా ఉపాధి హామీ పిడి విజయప్రసాద్‌ను వివరణకోరగా ధర్మవరం మండలంలోని ఏయే పంచాయితీల్లో ఈ విధంగా అక్రమంగా పనులు చేయకుండా బిల్లులు చేసుకున్నారో వాటిపై విచారణచేసి సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనాథ బాలికలకు సంరక్షణ కల్పిస్తాం

- బాలికల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన వైద్యాధికారి - తహశీల్దార్ భాగ్యలత

- సామాజిక మాధ్యమాల్లో స్పందించిన మానవతావాదులు - వార్త కథనంపై స్పందించిన అధికారులు

విచారిస్తున్న తహశీల్దార్ భాగ్యలత

విచారిస్తున్న డాక్టర్ రామకృష్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లలిత, మహిళా పోలీసులు

చిలమత్తూరు, మే 25 ప్రభాతవార్త

ఇద్దరి అనాథ బాలికల జీవనశైలిపై శనివారం వార్త దినపత్రికలో ప్రచురితమైన "అయినోళ్లు లేరు అనాథలుగా పసి ప్రాణాలు" అన్న కథనానికి వివిధ శాఖల అధికారులు స్పందించారు. తహశీల్దార్ భాగ్యలత, మండల వైద్యాధికారి రామకృష్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లలిత, మహిళా పోలీసు విభాగం వారు బాలికల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ రామకృష్ణ బాలికల ఆరోగ్య పరిస్థితి పరిశీలించారు. అక్కడి నుండి నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భాగ్యలత బాలికల జీవన శైలి, విద్యాభ్యాసం, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ భాగ్యలత మాట్లాడుతూ కస్తూరిబా విద్యాలయం ఎస్ఒతో ఫోన్‌లో మాట్లాడానని ఉన్నతాధికారుల నుండి మార్గదర్శకాలు జారీ చేస్తే బాలికలను చేర్చుకుంటామని చెప్పడంతో తహశీల్దార్ కార్యాలయం వారి నుండి కలెక్టర్‌కు బాలికల విద్యాభ్యాసానికి గాను సిఫారస్ లేఖ పంపుతున్నట్లు ఆమె తెలిపారు. బాలికల కుటుంబ నేపథ్యం తదితర విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సంరక్షణ చర్యలు చేపడతామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లలిత తెలిపారు. బాలికల భద్రత విషయంలో మహిళా పోలీసులు బాలికల సమాచారం సేకరించారు. ప్రచురితమైన కథనానికి సామాజిక మాధ్యమాల్లో కొంత మంది మానవతావాదులు బాలికలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని వారి వివరాలు ఇవ్వాలని ప్రభాతవార్తకు ఫోన్ చేసి మాట్లాడారు. ఏది ఏమైనా ప్రభాతవార్త కథనంతో ఆ బాలికలకు విద్య, మౌళిక వసతుల కల్పన ఏర్పాట్లపై అధికారులు ప్రస్తుతం దృష్టి కేంద్రీకరించారు.

జిల్లాకు అదనపు పోలీసు అధికారుల నియామకం

- అనంతపురం జిల్లాకు ముగ్గురు - సత్యసాయి జిల్లాకు ఇద్దరు నియామకం

అనంతపురం, మే 25 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో పలు జిల్లాలో పోలింగ్ సందర్భంగా హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఓట్ల వచ్చే నెల 4న ఓట్ల లెక్కింపు సందర్భంగా మరోసారి అవాంచిత సంఘటనలు చోటు చేసుకోకుండా అదనంగా పోలీసు అధికారులను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ డీజిపి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

వెంటనే జిల్లా ఎస్పీలకు రిపోర్టుచేయాలని ఆదేశాలు వచ్చాయి. ఆయా జిల్లాల ఎస్పీలు, డిఐజిలు కంట్రోల్‌లో అదనపు పోఓలీసు అధికారులు పని చేస్తారు. అనంతపురం జిల్లాకు కరీముల్లా షరీఫ్ (ఎస్పీ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డి.శ్రీహరిరాజు (ఏసిడి, డిఎస్పీ), సిహెచ్.విజయభాస్కర్ రాజు (డిఎస్పీ, రైల్వేస్)లను అదనంగా నియమించారు. శ్రీ సత్యసాయి జిల్లాకు డి.గంగాధరం (శ్రీకాకుళం, అదనపు ఎస్పీ), కె.వెంకటేశ్వరరావు (డిఎస్పీ, సిఐడి)లను అదనపు పోలీస్ అధికారులుగా నియమించారు. ఈ విధంగా అన్ని జిల్లాలకు అదనపు పోలీసు అధికారులను రాష్ట్ర డిజిపి నియమిస్తూ ఆదేశాలు ఇచ్చారు. సమస్యాత్మక నియోకవర్గాల్లో ఈ పోలీసు అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా చిత్తూరు జిల్లాకు కె.ఈశ్వర్‌రావు (ఎస్పీ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్), ఎం.వెంకటేశ్వరరావు (ఎడిడిఎల్ ఎస్పి, సెబ్, జిఆర్‌టి), తిరుపతి జిల్లాకు కెజివి.సరిత (ఎస్సి, సిఐడి), ఎం.మహేంద్ర(ఎస్పీ, ఎసిబి), ఎస్.శిరీష (డిఎస్పి, ఎసిబి), అన్నమయ్య జిల్లాకు బి.మో హన్‌రావు (డిఎస్పి, రైల్వే), ఎస్.ఎస్.భాస్కర్‌రావు (డిఎస్పి, సిఐడి), వైఎస్ఆర్ కడప జిల్లాకు వై.జెస్సి ప్రశాంతి (డిఎస్పి, ఎసిబి), కర్నూలుకు కె.సాయి ప్రసాద్ (డిఎస్పి, సిఐడి), నంద్యాలకు పరిశీలిస్తే.. దేవ ప్రసాద్ (ఎడిడిఎల్ ఎస్పి, ఎసిబి), కెటిటివి రమణరావు (డిఎస్పి, సిఐడి), షేక్ అబ్దుల్ ఖరీమ్ (డిఎస్పి, సిఐడి)లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

టిడిపి కార్యకర్తలను పరామర్శించిన తేదేపా నాయకులు



టిడిపి కార్యకర్తను పరామర్శిస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, మే 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని పాలవాయి గ్రామంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్తలు గాజుల ధనుంజయ రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న దళిత టిడిపి నాయకులు సురేష్ ఆరోగ్యంతో బాధపడుతూ ఉన్న వీరిని శనివారం మండల నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబు ఆదేశాల మేరకు వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేష్, ఎస్సీ సెల్ నాయకులు మల్లి పల్లి నారాయణ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

త్యాగానికి ప్రతి రూపం పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జయంతి

కళ్యాణదుర్గం టౌన్, మే 25 ప్రభాతవార్త

కల్లూరు సుబ్బారావు గురించి మాట్లాడుతున్న దృశ్యం

త్యాగానికి ప్రతి రూపం పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు, ఆయన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి స్థానిక చల్లా కాంప్లెక్స్‌లో స్వాతంత్ర సమరయోధులు పద్మశ్రీ కల్లూరు వారి జయంతి సమావేశంలో జిల్లాలో స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన కల్లూరు సుబ్బారావు రాయలసీమ అన్న పేరును ఈయనే నామకరణం చేశారు. రాయలసీమకు అన్యాయం జరగకూడదని శ్రీభాగ్ ఒడంబడికపై సంతకం చేశారు. తన సొంత స్థలంను లలిత కళాపరిషత్‌కు దానం ఇచ్చారు. ఈ శిష్యులుగా నీలం సంజీవరెడ్డి, తరిమెల నాగిరెడ్డి, ఐదుకల్లు సదాశివన్ లాంటి వాళ్లు కూడా ఈయన ద్వారా జాతీయ స్థాయిలో రాణించారన్నారు. ఈ త్యాగం అనంతపురంజిల్లా వృద్ధికి పరితపించిన కల్లూరు సుబ్బారావుకి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారులసంఘ గౌరవాధ్యక్షులుచల్లా రాజశేఖర్ చౌదరి, జర్నలిస్టు లింగప్రసాద్, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కరణం మల్లికార్జున బాబు స్ఫూర్తి నరసింహులు, ఓబుళరాజు, రోజ్లీ, రాజేష్, మురళీ, సెలిన చౌదరి, బాబా తదితరులు శ్రద్ధాంజలి అర్పించారు.

విద్యుత్ సమాచారం

కళ్యాణదుర్గం టౌన్, మే 25 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమస్య ఎక్కడ అని విద్యుత్ సిబ్బంది సమస్య పరిష్కారం కోసం కష్టపడుతున్నారు. వర్షం ఈదురు గాలులు ఎక్కువ ఉన్నందున విద్యుత్ శనివారం రాత్రికి వచ్చేది కష్ట సాధ్యమని తెలుస్తోంది. ఒక వేల వర్షం ఆగి గాలి నిలిచిపోతే విద్యుత్ ఇచ్చే అవకాశం కాస్త ఉంది. పట్టణంతోపాటు పలు మండలాలు గ్రామాలకు విద్యుత్ అంతరాయము ఏర్పడింది.

వర్షపు నీటితో చెక్ డ్యాంకు జలకళ

కంబదూరు, మే 25 ప్రభాతవార్త

చెక్ డ్యాంలో నీరు

మండల వ్యాప్తంగా కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఓబుగానిపల్లి గ్రామంలో ఆర్డిటి సంస్థ నిర్మించిన చెక్ డ్యాంకు వర్షపు నీరు చేరడంతో జలకళ సంతరించుకుంది. ఈ సందర్భంగా రైతులు, ప్రజలు చెక్ డ్యాంలో ప్రవహిస్తున్న నీటిని చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదైనా తగిన సమయంలో వర్షాలు కురిసి మంచి పంటలు చేతికందాలని కంబదూరు మండల రైతులు ఆకాంక్షిస్తున్నారు.

నాణ్యమైన విత్తన వేరుశనగను అందించాలి

కంబదూరు, మే 25 ప్రభాతవార్త

డాబా రమేష్

రైతులకు సబ్సిడితో కూడిన నాణ్యమైన వేరుశనగ విత్తనాలను అందించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కంబదూరుమండల ఎస్సీ, ఎస్టీ జేఏసీ దళిత గిరిజన సంఘాల మండల అధ్యక్షుడు డాబా రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నాసిరకం విత్తనాల వల్ల రైతు పండించిన పంటలో దిగుబడిరాక నష్టం వాటిల్లే అవకాశం ఉంటుందని అన్నారు. కావున కంబదూరు మండల వ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని విత్తనాలను పరిశీలించి రైతులకు పంపిణీ చేయాలని కోరారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

గ్రామస్తులకు అధికారులు సూచనలు ఇస్తున్న దృశ్యం

గుత్తి, మే 25 ప్రభాతవార్త

ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు తీసుంటామని సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ నబీరసూల్ హెచ్చరించారు. మండలంలోని బసినేపల్లి, బసినేపల్లితాండాలో శనివారం నాకాబంది నిర్వహించి పోలీసు సిబ్బందితో కవాతు చేశారు. ఈ సందర్భంగా వారు గ్రామస్తులతో మాట్లాడుతూ 144 సెక్షన్, 30 యాక్టు అమలులో వుందని పెద్దసంఖ్యలో ప్రజలు గుమికూడరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

అమరాపురం, మే 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో అమరాపురం వైద్య ఆరోగ్య మైత్రి కూటమి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు మైత్రి కూటమి సభ్యులు డాక్టర్ బసవరాజు, శ్రీనివాస్‌మూర్తి, రమేష్‌బాబు, మెడికల్ అజయ్‌లు తెలిపారు. ఈ శిబిరానికి వైద్యనిపుణులు డాక్టర్ జ్యోతి విజయ్‌కుమార్, డాక్టర్ ఓంకార్ నాయక్‌లు విచ్చేస్తున్నారని మండల ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

నీట మునిగిన హమాలీ కాలనీ పరిసరాలు..!

-ఇళ్లల్లోకి చేరిన వర్షపునీరు, బిక్కుబిక్కుమంటున్న ప్రజలు
-వర్షపునీరు పారకుండా వంకకు అడ్డువేసిన ఫలితం
-స్పందించని మేజర్ పంచాయతీ, రెవిన్యూ అధికారులు

నీట మునిగిన హమాలీ కాలనీ పరిసర ప్రాంతాలు

ఉరవకొండ, మే 25 ప్రభాతవార్త

శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి స్థానిక ఆర్టీసీ డిపో వెనుకవైపునగల హమాలీ కాలనీ, రాములమ్మ గుడి పరసర ప్రాంతాలు నీట మునిగి నివాసగృహాల్లోకి వర్షపునీరు చేరింది. పట్టణ బైపాస్ అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న గ్రీన్ ల్యాండ్ రెస్టారెంటు, సిమెంటు ఇటుకలు, ఇతరత్రా వస్తువుల తయారీ కేంద్రం, వెదురు బొంగులు వ్యాపార సముదాయం జలమయమైంది. ఎగువ నుంచి వచ్చే వర్షపు నీరు వంక ద్వారా ముందుకు

హమాలీ కాలనీకు వెళ్లే రోడ్డు మొత్తం వర్షపునీటితో నిండిన దృశ్యం

పారేదని అయితే స్థానిక మదిర రెస్టారెంటు వెనుక వైపున ప్రైవేటు స్థలం యజమానులు తమ స్థలంలో గరుసుమట్టి వేయించి ఎత్తు పెంచుకోవడంలో వంకనీరు పారే మర్గంలేక నీరు నిలిచిపోయి ఆ నీరు హమాలీ కాలనీ పరిసరాలను ముంచెత్తిందని స్థానికులు వాపోయారు. పదుల సంవత్సరాల నుండి పారే వంకకు అడ్డువేయడం ద్వారానే నేడు తాము నష్టపోవాల్సి వస్తోందని ఇళ్లల్లోకి మోకాలెత్తు నీరు చేరడంతో రాత్రంతా బిక్కుబిక్కుమంటు గడపాల్సి వచ్చిందన్నారు. వర్షపునీరు వంకలో పారేందుకు మార్గం సుగుమం చేసేంతవరకు ఇళ్లలోకి చేరిన నీరు తగ్గదని మేజర్ గ్రామ పంచాయతీ, రెవిన్యూ అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.

ఉరవకొండ మండలంలో 62.8 మిల్లీ మీటర్ల భారీ వర్షం..!

-జలమయమైన లోతట్టు కాలనీలు, పొంగిపొల్లిన చెరువులు, వంకలు

ఉరవకొండ, మే 25 ప్రభాతవార్త

నిండిపోయి మరువ పారుతున్న బూదగవి చెరువు

ఉరవకొండ మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షం 62.8 మిల్లీ మీటర్లుగా నమోదైంది. రాత్రి 8.30 గంటలు మోదలు 10.30 గంటల వరకు దాదాపు రెండు గంటలపాటు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో పట్టణంలోని లోతట్టు కాలనీల్లో నీరు చేరింది. బూదగవి చెరువు పూర్తిగా నిండిపోయి మరువ పారింది. మండలంలోని చిన్న చిన్న చెరువులు, కుంటలకు జలకళ సంతరించింది. వంక పారకుండా కొందరు ప్రైవేటు ప్లాట్ల యజమానులు అడ్డువేసిన ఫలితంగా అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కన రాములమ్మ గుడి వెనుకగల హమాలీ కాలనీ పరిసరాల్లోని పలు ఇళ్లలోకి నీరు చేరింది. గ్రీన్ ల్యాండ్ రెస్టారెంటు లోపలికి నీరు ప్రవేశించింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోకి మట్టిరోడ్లు చిద్రమై అడుగులలోతు గు ంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. స్థానిక ప్రైవేటు బస్టాండులోని సులభ్ కాంప్లెక్స్ వద్ద నీటి మడుగు ఏర్పడింది.

అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో రాణించాలి

-400కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఈఈ బి.వి.రమణమూర్తి
-కళాశాలలో ఘనంగా ఉద్యోగ విజయోత్సవ వేడుకలు

ఉరవకొండ, మే 25 ప్రభాతవార్త

ఉద్యోగ విజయోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ

విద్యార్థులు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని జీవితంలో రాణించడానికి ప్రయత్నించాలని 400కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి.రమణ మూర్తి అన్నారు. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామం లోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ అధ్యక్షతన ఉద్యోగ విజయోత్సవ వేడుకలు ఘనంగా జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈఈ బి.వి.రమణమూర్తి మాట్లాడుతూ చేసే పనిలో ఏకాగ్రత ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అలాంటివారికి అవకాశాలు కూడా వెతుక్కుంటూ వస్తాయన్నారు. ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్అలీ మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులుబోధించే ప్రతి అంశాన్ని మననం చేసుకుంటే ఎంపిక చేసుకున్న కోర్సులను దిగ్విజయంగా పూర్తిచేసి ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు పొందుతారన్నారు. కళాశాలలోతృతీయ సంవత్సరం చదువుతూ ప్రాంగణ నియామకాల ద్వారా చెన్నైకు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్‌ఫర్‌అకడమిక్ స్కిల్స్‌లో 42మంది, మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీలో ఒకరు ఉద్యోగం పొందగా ఈ సందర్భంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి 400కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఈఈ బి.వి.రమణమూర్తిను శాలువాకప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణ, శిక్షణాధికారి ఎస్.అలీహాప్ హుసేన్, ట్రిపుల్ ఇఇఇ విభాగాధిపతి వై.సురేష్‌బాబు, సివిల్ ఇంజనీరింగ్ ఇంచార్జ్ హెచ్.మోసెస్ రవీంద్రనాథ్, భౌతిక, ఆంగ్ల ఉపన్యాసకులు కె.ధనలక్ష్మి, కె.వెంకటేష్‌నాయక్, ట్రిపుల్ ఇఇఇ శాఖ అధ్యాపకులు పి.అనీల్, బి.చంద్రమోహన్, జి.రాజేష్‌కుమార్, పి.రామానాయుడు, జి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామక పత్రాలను చూపిస్తున్న విద్యార్థులు

పెన్నహోబిళ క్షేత్రంలో చురుగ్గా పారిశుద్ధ్య చర్యలు

-దగ్గరుండి పర్యవేక్షించిన ఇంచార్జ్ ఎంపీడీఓ పి.చంద్రమౌళి

ఉరవకొండ, మే 25 ప్రభాతవార్త

పెన్నహోబిళ క్షేత్రంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులు దృశ్యాలు

వండర్ల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో పారిశుద్ధ్య చర్యలు చురుగ్గా కొనసాగుతున్నాయి. లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్న క్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలతోపాటు కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి కూడా వేలాది భక్తులు క్షేత్రానికి తరలివస్తుండటంతో అధికారులు పారిశుద్ధ్య మెరుగనకు చర్యలు చేపట్టారు. ఈఓఆర్‌డీ, ఇంచార్జ్ ఎంపీడీఓ పి.చంద్రమౌళి ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీతోపాటు మండలంలోని వివిధ పంచాయతీలకు చెందిన పారిశుద్ధ్య కార్మికులను పెన్నహోబిళంలో పారిశుద్ధ్య పనులకు నియమించి పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 28న బ్రహ్మ రథోత్సవం జరుగనుండగా లక్ష మందికిపైగా భక్తులు పాల్గొంటారని అంచనాలు ఉండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మురుగు, చెత్తచెదారాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నారు. మాడ వీధుల్లో రథోత్సవం నిర్వహణకు ఎలాంటి ఆటంకం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

10వ తరగతి అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షల్లో 218 మంది విద్యార్థులు గైర్హాజరు

-245 మందికిగాను కేవలం 27 మంది విద్యార్థులు హాజరు

ఉరవకొండ, మే 25 ప్రభాతవార్త

10వ తరగతి అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా 2వరోజు పరీక్షకు 218 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 245 మంది విద్యార్థులకు గాను కేవలం 27 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్‌లో 49 మంది విద్యార్థులకుగాను కేవలం నలుగురు విద్యార్థులు మాత్రమే హాజరుకాగా 45 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల సెంటర్‌లో 28 మందికిగాను కేవలం ఒకరు మాత్రమే హాజరుకాగా 27 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల సెంటర్‌లో 38 మందికిగాను ఆరుగురు హాజరుకాగా 32 మంది గైర్హాజరయ్యారు. ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సెంటర్‌లో 34 మందికిగాను నలుగురు హాజరుకాగా 30 మంది గైర్హాజరయ్యారు. మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల సెంటర్‌లో 25 మందికిగాను ముగ్గురు హాజరుకాగా 22 మంది గైర్హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో సెంటర్‌లో 40 మందికిగాను నలుగురు హాజరుకాగా 36 మంది గైర్హాజరయ్యారు. ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సెంటర్‌లో 31 మందికిగాను ఐదుగురు మాత్రమే హాజరుకాగా 26 మంది గైర్హాజరయ్యారు.

ఋతుస్రావం నిషిద్ధ అంశంకాదు సహజమైన శారీరక ప్రక్రియ

-మాసికా మహోత్సవంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.ఎన్.శ్రీదేవి

ఉరవకొండ, మే 25 ప్రభాతవార్త

మాసికా మహోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ బి.ఎన్.శ్రీదేవి

ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ఋతుస్రావం అనేది నిషిద్ధ అంశం కాదని సహజమైన శారీరక ప్రక్రియని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.ఎన్. శ్రీదేవి అన్నారు. పట్టణంలోని 10వ వార్డులోగల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం మార్పు మాసికా మహోత్సవ్-2024 (పీరియడ్ ఫెస్టివల్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి పీడీ బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి మహిళ రుతుక్రమాన్ని భిన్నంగా అనుభవిస్తారని గుర్తించడం చాలా ముఖ్యమన్నారు. కొందరు దీనిని బహిరంగంగా ఆలింగనం చేసుకుంటారని మరికొందరు అసౌకర్యంగా లేదా అవమానంగా అనుభవిస్తారన్నారు. మాసికా మహోత్సవ్ ఋతుస్రావం యొక్క అవమానాన్ని తగ్గించడానికి ఉద్దేశించబడిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఖాళీలను తిరిగి పొందడం, ఈక్విటిని ప్రోత్సహించడం, చేరికను ప్రోత్సహించడం లక్ష్యమన్నారు. ఈ ఏడాది 35 సంస్థల కృషితో నాలుగు ఖండాల్లోని 18 దేశాలకు ఈ ఉత్సవం చేరుకుందన్నారు. ప్రతి ఒక్కరూ మార్పుకు ప్రతినిధిగా ఉండి మనస్తత్వాలను మార్చడంలో ఋతుస్రావం గురించి బహిరంగ సంభాషణను ప్రోత్సహించడంతోనే పురోగతి సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా మాసికా మహోత్సవం బ్యానర్, పోస్టర్లను అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజమ్మ, వైకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుత్తి దర్గాలో అన్నదానం

గుత్తి, మే 25 ప్రభాతవార్త

ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని ఖజాబందేనవాజ్ గ్రేస్‌దాస్ దర్గాలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు, చదివింపులను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి టైలర్ ఫకృద్దీన్ ఆధ్వర్యంలో మత గురువు అన్వర్‌బాష హుసేనీ చేతుల మీదుగా మదరసాలోని విద్యార్థులకు పవిత్ర ఖురాన్ గ్రంథాలను ఉచితంగా అందచేశారు. వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, తదితరులు ప్రత్యేకన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఉరుసును పురస్కరించుకుని పెద్దఎత్తున భక్తులు హాజరై తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తలకు ఆలయం ప్రాంగణంలో భారీఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కమిటీ సభ్యులు అప్జల్, జలీల్, రషీద్, షఫి, రఫి, కాశీం, పాల్గొన్నారు.

18 రికార్డులు లేని బండ్లు సీజ్

- పాతకేసులు ఉన్న వారి ఇళ్ల తనిఖీ - రౌడీ షీటర్లకు ముందస్తు హెచ్చరిక - సిఐలు మనోహర్, రాజ్‌కుమార్

అగళి, మే 25 ప్రభాతవార్త

కార్డెన్ సెర్చ్ చేస్తున్న సిఐలు, ఎస్ఐ

ఎన్నికల అనంతరం కౌంటింగ్ నాటికి గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా నర్సాంబూది గ్రామంలో సిఐలు మనోహర్, రాజ్‌కుమార్ తోపాటు ఎస్ఐ వీరేష్, గుడిబండ ఎస్ఐ ముని ప్రతాప్ తోపాటు 18 మంది సిబ్బందితో కలిసి నర్సాంబూది గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు. గతంలో కేసులు ఉన్నవారి ఇళ్లను తనిఖీ చేయడంతోపాటు గతంలో సారా అమ్ముతున్న వారి ఇళ్లను తనిఖీ చేశారు. లూజ్‌పెట్రోల్ అమ్మకూడదని హెచ్చరించారు. టపాసులు, పెట్రోల్ లాంటివి అమ్మకూడదన్నారు రౌడీ షీటర్లుగా ఉన్నవారిని మండలంలో గుర్తించి వారిని ముందు జాగ్రత్త చర్యగా 144సెక్షన్ 30 పోలీస్ యాక్టు గురించి వివరించారు. బస్టాండ్ ప్రాంతంలో అవగాహన కార్యక్రమాన్ని ప్రజలతో ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో పోలింగ్ అనంతరం ఎలాంటి గొడవలకు, దౌర్జన్యాలకు పాల్పడకూడదని, కౌంటింగ్ నాటికి ప్రశాంతంగా కౌంటింగ్ జరగాలని పాత కేసులు ఉన్నవారిని, రౌడీ షీటర్లను గతంలో మద్యం అమ్మిన వారిని రికార్డులు లేని 18 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై వీరేష్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గొడవలు, దౌర్జన్యాలు లాంటివి జరగకుండా అలాంటి వాటికి పాల్పడితే శాఖ పరంగా గట్టి చర్యలు తీసుకుంటామని సిఐలు, ఎస్ఐలు హెచ్చరించారు.

గ్రామాలలో ప్రశాంతతకు భంగం కలిగిస్తే ఉక్కుపాదం మోపక తప్పదు - ఎస్సై

చెన్నేకొత్తపల్లి, మే 25 ప్రభాతవార్త

గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

గ్రామాల్లో ప్రశాంతంకు భంగం కలిగిస్తే ఉక్కుపాదం మోపక తప్పదని ఎస్ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు చెనే్నకొత్త ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది అలాగే ఎపిఎస్‌పి వారితో కలిసి మండల పరిధజలోని హరియాన్ చెరువు గ్రామంలో శనివారం కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల ట్రబుల్ మాంగర్స్ ఇళ్లు, పాతలిక్కర్ కేసులలో ఉన్న వారి ఇళ్లు సోదాలు నిర్వహించారు. అలాగే గ్రామంలో వాహనాల యొక్క రికార్డులు కూడా తనిఖీ చేసి గ్రామంలో 06 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి సంబంధిత రికార్డులను పరిశీలించారు. గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలతో ముచ్చటించి రాబోయే రోజులలో శాంతి భద్రతలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బ్రతకాలని, గ్రామంలో అందరూ అన్నదమ్ములా జీవించాలని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి అని హెచ్చరించారు.

మూడు రోజులుగా మంచి నీరు లేక ఇక్కట్లు

అగళి, మే 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో సిస్టం ద్వారా 5 రూపాయల కాయిన్ వేస్తే 20 లీటర్ల మంచి నీరు వస్తుంది. అగళి సంత మార్కెట్‌లో దాదాపు 3 కోట్ల వ్యయంతో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మధర్‌ప్లాంట్ మంజూరు కాగా వైఎస్ఆర్‌సిపి హయాంలో పనులు పూర్తి అయ్యాయి. సదరు మధర్‌ప్లాంట్ ద్వారా 3 బోర్లు తవ్వించినీటిని పైప్‌లైన్ ద్వారా మదర్‌ప్లా ంట్‌కు తరలించి అక్కడ శుద్ధి చేసిన నీటిని 18 గ్రామాలకు నీటిని ట్రాక్టర్ల, నీటి ట్యాంకర్ల ద్వారా 18 గ్రామాల్లో ఏ ర్పాటు చేసిన సిస్టన్లకు నీటిని ఏర్పాటు చేస్తున్నారు. సదరునీటిని 5రూపాయల కాయిన్‌వేసి ప్రజలు మంచినీటిని తీసుకెళ్తున్నారు. అగళి మారెమ్మగుడి వద్ద గల మంచి నీటి ట్యాంకు చెడిపోయి మూడు రోజులైనా మరమ్మత్తు చేయకపోవడంతో మంచి నీటి కోసం ప్రజలు పాట్లు పడుతున్నారు. ఇతరనీటిని తాగి డబ్బు, జలుబుతో గొంతు నొప్పితో బాధపడుతున్నామని, సత్వరమే సాంకేతిక లోపాన్ని సరిచేసి సిస్టన్ ద్వారా నీటిని సరఫరా చేయాలని అగళి ప్రజలు కోరుతున్నారు.

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

- అన్నీ ఉన్న ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో చేరండి ప్రిన్సిపాల్ ప్రశాంతి పిలుపు

ధర్మవరం టౌన్, మే 24 ప్రభాతవార్త

ప్రైవేటు కళాశాలల మోజులోపడి అవగాహనా లోపంతో విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై.ప్రశాంతి ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. ప్రైవేటుకళాశాలలకు ధీటుగా తమకళాశాలలో ఉత్తమ ఫలితాలు వచ్చాయని ఆమె గుర్తుచేశారు. ఇటీవల విడుదలైన పరీక్షా ఫలితాల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో జి.పవన్‌కుమార్(బైపిసి) 954/1000 మార్కులు సాధించారని తెలిపారు.ఎంపిసిలో ఎం.లక్ష్మీ కుమార్942/1000 మార్కులు, బి.గౌతం915/1000 మార్కులు సాధించా రని తెలిపారు. ఇటి ద్వితీయ సంవత్సరంలో ప్రశాంత్‌కు 833/1000 మార్కులు, ఎంఎల్‌టిలో లిఖిత్ కుమార్‌కు 830/1000 మార్కులు వచ్చాయన్నారు. వీరితో పాటు పలువురు విద్యార్థులు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించారని ఆమె తెలిపారు. అన్ని సౌకర్యాలతో పాటు పూర్తి స్థాయి ఫ్యాకల్టీ కలిగిన తమ కళాశాలలో చేరాలని ఆమె విద్యార్థులకు తల్లిదండ్రులకు పిలుపునిచారు. తల్లి దండ్రులకు ఆర్థిక భారం లేకుండా నామమాత్రపు ప్రభుత్వ ఫీజులతో తమ కళాశాలలో చేరవచ్చని ఆమె కోరారు. పదవతరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు పదవ తరగతి హాల్ టిక్కెట్లు, ఆన్‌లైన్ మార్కుల జాబితాతో (టిసి లేకపోయినా) నేరుగా కళాశాలలో చేరవచ్చన్నారు. ఎంపిసి,బైపిసి, సిఇసి,హెచ్‌ఇసిగ్రూపులలో ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో చేరవచ్చన్నారు. ఒకేషనల్ కోర్సులైన ఎంఎల్‌టి, ఇటి, సెరికల్చర్ గ్రూపులు ఉన్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే అడ్మీషన్లు ప్రారంభమయ్యాయని, జూన్ 1 నుండి తరగతులు ప్రారంభం అవుతాయని ఆమె సూచించారు.

బ్రహ్మరథోత్సవం రోజు పెన్నహోబిళానికి ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సు

-ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ బాలాజీదయాల్

ఉరవకొండ, మే 25 ప్రభాతవార్త : లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్

03ATP25_03ATP25.qxd 25-05-2024 PM 10:47 Page 1

ఇంటర్ పరీక్షలను పరిశీలించిన జడ్పి సీఈఓ

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జడ్పి సీఈఓ

అనంతపురం న్యూటౌన్, మే 25 ప్రభాతవార్త

ఇంటర్మీడియెట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా రెండో రోజు శనివారం జరిగిన పరీక్షలను ప్రభుత్వ జూనియర్ కళాశాల, నగర శివారులోని శ్రీ సత్యసాయి జూనియర్ కలేజీలోని పరీక్షల కేంద్రాలను జడ్పి సీఈఓ వైకోం నైదియాదేవి పరిశీలించారు. మొదటి సంవత్సర పరీక్షలకు జనరల్ విద్యార్థులు 7577 మంది విద్యార్థులకుగాను 7295 మంది హాజరుకాగా 282 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ 598 మందికి 581, మధ్యాహ్నం జనరల్ 341కిగాను 325, అలాగే ఒకేషనల్ 198కిగాను 1933 మంది. కన్వీనర్ ఐదు, డిఐసి మెంబర్స్ ఐదు, ఫ్లయింగ్స్క్వాడ్ నాలుగు, సిట్టింగ్ స్క్వాడ్ నాలుగు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతపురం ఇంటర్మీడియెట్ విద్యా మండలి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్ యం.వెంకటరమణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

నాణ్యమైన విత్తనాన్ని రైతులకు అందజేస్తాం

విత్తన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఏడి రవి

బుక్కరాయసముద్రం మే 25 ప్రభాతవార్త

నాణ్యమైన విత్తనాన్ని రైతులకు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వ్యవసాయశాఖ ఏడి రవి అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగ ఆయన రైతులతో మాట్లడుతూ వేరుశనగ విత్తనకాయలు నాణ్యతగురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు విత్తన కాయలు గురించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో ఇప్పటివరకు 2235 మంది విత్తనం కాయలకొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 1875 మంది రైతులు నగదు చెల్లించారని 1385 మంది రైతులకు 1224.2 క్వింటాళ్ళ వేరుశనగ కాయలు తీసుకెళ్లారని తెలియజేశారు. అనంతరం విత్తన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల వ్యవసాయాధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, సిబ్బంది అనూష, సచివాలయం4 పంచాయితీ సెక్రటరీ సువర్ణమ్మ, డిఎ రమణ, రైతులు పూలనారాయణస్వామి, శివారెడ్డి, పూల రంగా, అక్కులప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎడారిలో ఒయాసిస్సు పెన్నా..!

- ప్రకృతి వైపరీత్యాలతో కనుమరుగవుతోంది : కెవి.రమణ

అనంతపురం, మే 25 ప్రభాతవార్త బ్యూరో

ఎడారిలో ఒయాసిస్సు పెన్నా అని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ పేర్కొన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నందికొండలలో పుట్టి, రాయలసీమ ఎడారి జిల్లాలలో ప్రవహిస్తున్న ఈ నది 50 సంవత్సరములకు ఒకసారి కూడా పారని దుస్థితి. కారణం ఈ ప్రాంత వర్ష ఛాయ ప్రాంతంగా మారిపోవడం, పెన్నా నదిలో వర్షపాతం 1412.58 టిఎంసీలు లభ్యమవుతున్న దని, ప్రతి సంవత్సరం 389.16 టిఎంసీల ప్రమాణం ఉంటుందని తేల్చడం చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. తల మీద మెడ ఉన్న ఎవరైనా 30 ఏళ్ల వర్షపాత ప్రవాహాలను ఆధారంగా తీసుకుంటారా..? కనీసం 100 సంవత్సరాల వర్షపాత ప్రవాహాలు ఆధారంగా చేసుకుని లెక్క కడితే నిజాలు తెలుస్తాయి. 100 సంవత్సరముల క్రితం పారిన పెన్నా 2022-23 సంవత్సరంలో మొట్టమొదటి సారి పారింది. అంటే పూర్తిగా ఒక జనరేషన్ తర్వాత గాని పెన్నానది పారే పరిస్థితి లేదు. తద్వారా పెన్నా బేసిన్ 55, 21 చదరము కిలోమీటర్లలో 54.905 చదరపు కిలోమీటర్లకు అంటే సుమారు 308 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణం తగ్గిపోయింది. పెన్నా నది స్థాయిలో ప్రవహిస్తున్నదో ఈ లెక్కలే చెబుతాయి. ఇలాంటి నదిలో ప్రవహించే నీటి లెక్కలను అధికంగా చూపించడం వెనక కేంద్ర ప్రభుత్వం రాయలసీమ పట్ల కక్షపూరిత వైఖరి కనబడుతోంది. ఇలాంటి అశాస్త్రీయ, కక్ష పూరిత ఈ చర్యలను ఎటువంటి పరిస్థితులలో రాయలసీమ ప్రాంత ప్రజలు అంగీకరించరు. బలవంతంగా రుద్దాలనుకుంటే తిరుగుబాటు తప్పదు.

చిట్స్ నడుపుతున్న టీచర్‌ను సస్పెండ్ చేయాలి

- డిఈఓకు ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లన్న ఫిర్యాదు : విచారణకు ఆదేశించిన డీఈఓ

అనంతపురం న్యూటౌన్, మే 25 ప్రభాతవార్త

పాఠశాలలకు వెళ్లకుండా, నిత్యం ఫారిన్ సర్వీస్ కింద సమగ్ర శిక్షలో పని చేస్తూ టీటీలు, చిట్స్ నడుపుతున్న ఏపిఓ జె.నారాయణస్వామిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు యల్లన్న శుక్రవారం సాయంత్రం డీఈఓను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీచర్ నారాయణస్వామి దాదాపు 10 సంవత్సరాలుగా పాఠశాలకు వెళ్లకుండా ఫారిన్ సర్వీస్ కింద సమగ్ర శిక్షలో పని చేస్తున్నారన్నారు. అక్కడ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పట్ల వివక్షత చూపిస్తూ, సాటి ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. గెజిటెడ్ హోదా కలిగిన ఎంఈఓలను గౌరవించకపోవడం, ఇటీవల దళిత ఉద్యోగులను బెదిరించారన్నారు. దీని నుంచి బయటపడటానికి సాటి ఉద్యోగులను సఖ్యత ఏర్పాటుచేసుకొని, తాము స్నేహపూర్వకంగా ఉన్నామని, పత్రిక ప్రకటన ఇవ్వడానికి అర్హత లేనప్పటికీ, పత్రిక ప్రకటన ఇచ్చారన్నారు. ఏపిఓ గత డిఈఓ హయాంలో విధులకు సక్రమంగా వెళ్లకుండా, తన సొంత పనులు చేసుకుంటూ జీతాలు చేయించుకున్నారన్నారు. అతను టీచర్ అయ్యి ఉండి తన ఇంటి దగ్గర చీటీ వ్యాపారం నిర్వహిస్తున్నారన్నారు. ఎవరైనా టీచర్లు చీటీలు, చిట్స్ వేయకుంటే పలు రకాలుగా ఇబ్బందులకు గురి చ ఏస్తుంటారని తమ దృష్టికి వచ్చిందన్నారు. కావున ఏపిఓపైన విచారణ చేసి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతని ఫారిన్ సర్వీసు కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు డీఈఓ స్పందిస్తూ.. దీనిపైన విచారణ చేసి ఏపిఓపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు

90 శాతం విద్యార్థులు గైర్హాజరు

అనంతపురం న్యూటౌన్, మే 25 ప్రభాతవార్త

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా శనివారం రెండో రోజు జరిగిన పరీక్షకు 90 శాతం మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డిఈఓ బి.వరలక్ష్మి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 45 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9:30 గంటల నుంచి 12:45 గంటల వరకు జరిగిన పరీక్షకు 1680 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా అందులో 170 (పదిశాతం) మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా అందులో 170 (పది శాతం) మంది విద్యార్థులు మాత్రమే హాజరై మిగిలిన 1510 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. పరీక్ష కేంద్రాలను డిఈఓతోపాటు ఏసి గోవిందనాయక్ తనిఖీ చేశారు. మొదటి రోజు పరీక్షకు 52 శాతం మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. రెండో రోజు పరీక్షకు 90 శాతం మంది విద్యార్థులు గైర్హాజరు కావడం సంబంధిత పాఠశాలల హెచ్ఎంలు, టీచర్ల నిర్లక్ష్యానికి నిదర్శనం.

కల్లూరు సుబ్బారావు సేవలు చిరస్మరణీయం

కల్లూరు సుబ్బారావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 25 ప్రభాతవార్త

దేశ స్వాతంత్ర్యం కోసం విశేష కృషి చేసిన పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు చిరస్మరణీయులని అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గురుప్రసాద్ తెలిపారు. కల్లూరు సుబ్బారావు 127వ జయంతి వేడుకలను శనివారం లలిత కళాపరిషత్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిషత్ అధ్యక్షులు గాజుల వేంకటసుబ్బయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గురుప్రసాద్ హాజరయ్యారు. పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు వేంకటసుబ్బయ్య, గాజుల పద్మజ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధునిగా అందరికి తెలిసిన కల్లూరు సుబ్బారావు కళలను ప్రోత్సహించాలనే తపనతో స్థాపించిన లలిత కళాపరిషత్ ఎందరో కళాకారులను తయారు చేసిందన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో కళల అభ్యున్నతికి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రముఖ సమాజ సేవకులు తరిమెల అమర్నాథ్‌రెడ్డికి కల్లూరు సుబ్బారావు పురస్కారం ప్రదానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తరిమెల అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ కరువు ప్రాంతమైన అనంతలో రక్తానికి మాత్రం కరువు లేదన్నారు. మానవతా ఆధ్వర్యంలో దశాబ్దాలుగా రక్తదానంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ రక్తదానం చేయిస్తున్నట్లు తెలిపారు. కల్లూరు సుబ్బారావు పేరు మీద అవార్డు స్వీకరించడం గర్వకారణంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థినిలతో నృత్య ప్రదర్శన, పరిషత్ బృందంచే నిర్వహించిన "శ్రీకృష్ణ రాయబారం" నాటకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాకారులు గోసేవ నారాయణస్వామి, రామగోవింద్, సుధాకర్, బాబు, పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

అనంతపురం రూరల్, మే 25 ప్రభాతవార్త

కొడిమి ఓబులేసు (ఫైల్‌ఫోటో)

అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన యువరైతు కొడిమి ఓబులేసు అప్పుల బాధతో శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ సంవత్సరం వర్షాలు సరిగా రాకపోవడంతో వ్యవసాయం కోసం తెచ్చిన అప్పులు పెరిగిపోయి వాటిని చెల్లించలేక పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న మండల కన్వీనర్ గోవిందరెడ్డి, సర్పంచ్ ప్రశాంత్‌కుమార్, ఎంపిటిసీ రాగే రేవతి పెద్దప్ప, ఉపసర్పంచ్ ఓబులేసు, స్థానిక నాయకులు లింగ మయ్య, రాఘవరెడ్డి, సుధీర్‌రెడ్డిలు కొడిమి ఓబులేసు పార్థివదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు ధైర్యంచెప్పి, మీకు తోపుదుర్తి కుటుంబం, స్థానిక నాయకులు అండగా ఉంటారని, ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని వారికి భరోసా కల్పించారు.

అడిగిన రైతులందరికీ విత్తన పంపిణీ

విత్తన వేరుశనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

శింగనమల, మే 25 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా విత్తన సాగు కొరకు అడిగిన రైతులందరికీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేస్తామని మ ండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదలచేస్తూ శుక్ర, శనివారాల్లో రెండు రోజులు క లిపి 1070 మంది రైతులకు 885.3 క్వింటాళ్లు రాయితీ వేరుశనగ కె-6 రకం పంపిణీ చేయడం జ రిగిందని, ఇంకా మండలానికి 914 క్వింటాళ్లు కె-6 రకం ఏపి సీడ్స్ ద్వారా సప్లై కావాల్సి ఉంది. స్టాకు వచ్చిన వెంటనే రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఘనంగా రాకెట్ల రామాంజనేయులు పుట్టినరోజు వేడుకలు

కేక్ తినిపిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, మే 25 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కుమ్మర శాలివాహన వెల్ఫేర్ కమిటి మెంబర్, అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ సచివాలయ కన్వీనర్ అయిన రాకెట్ల రామాంజనేయులు పుట్టినరోజు వేడుకలను సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, ఎంపిటిసీ గౌస్, స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు ఉట్టి బాలకృష్ణ, పూజారి రామ్మోహన్, మాధవరెడ్డి, భరత్, శ్రీహరి, చింతగింజల రవి, నాగేంద్ర పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి కేక్ కటౌచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాకెట్ల రామాంజనేయులు ఆరోగ్యంగా, కుటుంబసభ్యులతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బస్టాండ్‌లో తృటిలో తప్పిన ప్రమాదం

అమడగూరు, మే 25 ప్రభాతవార్త

అమడగూరు బస్టాండ్‌లో శనివారం మోటర్‌సైకిల్, కారు ఢీ కొన్న సంఘటనలో ఇరువురు ప్రాణాలతో బయటపడ్డారు. దీంతో తృటిలో ప్రమాదం తప్పింది. బస్టాండ్ పరిధిలో ఎక్కువ మలుపు వుండడంతో ఒకరికొకరు కనబడకపోవడంతో చిన్న ప్రమాదం కారణంగా వాహనదారులు ఇద్దరు బయటపడ్డారు. బస్టాండ్ వద్ద వున్న వారు ఇద్దరికి సర్ది చెప్పి గొడవలు లేకుండా పంపించి వేశారు. బస్టాండ్ వద్ద తరుచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా ఆయా శాఖల అధికారులు పట్టించుకోవడం లేదని వారి నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా బస్టాండ్ ప్రాంతాన్ని సందర్శించి వాహనాల రాకపోకలకు రహదారిని సువిశాలంగా చేయాలని వాహనదారులు అధికారులు కోరుతున్నారు.

ప్రమాదం జరిగిన ప్రదేశంలో గుమి కూడిన జనాలు

పాలిటెక్నిక్ ప్రవేశాల కౌన్సిలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

తాడిపత్రిరూరల్, మే 25 ప్రభాతవార్త

పాలిసెట్-2024లో ఉత్తీర్ణత పొంది ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ ప్రవేశాల కొరకు నిర్వహించే కౌన్సిలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శైలేంద్రకుమార్ తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు (బిసి/బిసిలు 700 రూపాయలు, ఎస్‌సి/ఎస్‌టిలు 250 రూపాయలు) చెల్లించి ఆ రశీదుతో పాటు ఒరిజనల్ సర్టిఫికెట్లు, 2 సెట్ల జెరాక్స్ కాపీలతో ర్యాంకుల ప్రకారం ఆయా తేదీల్లో ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. మే 27 నుండి జూన్ 3 వరకు దృవపత్రాల పరిశీలన, మే 31 నుండి జూన్ 6వరకు వెబ్ ఆప్షన్స్ నమోదు జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎస్‌టి విద్యార్థులు అనంతపురంలోను మరియు స్పెషల్ కేటగిరి (పిహెచ్, స్పోర్ట్స్) విద్యార్థులు విజయవాడలో మాత్రమే సూచించిన తేదీల ప్రకారం కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు హెల్ప్ లైన్ 9493773778కు సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. తాడిపత్రి పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్, ఈఈఈ, ఈసిఈ బ్రాంచుల్లో ప్రతి విభాగంలో 60 సీట్లు వుంటాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ, ఎస్ఐలు

పుట్లూరు, మే 25 ప్రభాతవార్త

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవని సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ హేమాద్రి హెచ్చరించారు. శనివారం మండలంలోని ఏ.కొండాపురం గ్రామంలో సిఐ, ఎస్ఐలు గ్రామస్తులతో కలిసి గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ అనంతరం టపాసులు పేల్చడం, విజయోత్సవర్యాలీలు నిర్వహించడం, గుంపులు గుంపులుగా వుండడం నిషేధమన్నారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే తమదైనశైలిలో చర్యలు తీవ్రంగా వుంటాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

-వేల ఎకరాల్లో నేలకొరిగిన పండ్లతోటలు

-నష్టపోయిన పంటలను పరిశీలించిన జిల్లా అధికారులు

నేలకూలిన బొప్పాయి చెట్లను పరిశీలిస్తున్న అధికారులు

పుట్లూరు, మే 25 ప్రభాతవార్త

గాలివాన బీభత్సంతో మండలంలోని చింతకుంట, కందికాపుల, సూరేపల్లి, కడవకల్లు, సంజీవపురం, అరకటవేములు, తదితర గ్రామాల్లో వేలాది ఎకరాల్లో అరటి, బొప్పాయి, దానిమ్మ, తదితర పండ్లతోటలు నేలకొరిగాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి నరసింహారావు క్షేత్రస్థాయిలో వెళ్లి పండ్లతోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యానశాఖ సిబ్బంది నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించి నివేదికను అందచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ శ్యామల, ఎంపిఇఒలు సుమతి, సర్పరాజు, తదితరులు పాల్గొన్నారు.

టపాసులు విక్రయించరాదు - డిఎస్‌పి

షాపును తనిఖీ చేస్తున్న డిఎస్‌పి జనార్ధన్‌నాయుడు

యాడికి, మే 25 ప్రభాతవార్త

మండలంలోని టపాసుల యజమానులు టపాసులు విక్రయించరాదని శనివారం డిఎస్‌పి జనార్ధన్‌నాయుడు హెచ్చరించారు. యాడికిలోని ఐదు ప్రధాన టపాసుల యజమానుల షాపులను డిఎస్‌పితో పాటు సిఐ నాగార్జునరెడ్డి తనిఖీ చేశారు. ఎన్నికల నియమావళి ప్రకారం టపాసులు విక్రయ యజమానులు తమకు సహకరించాలని శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని టపాసులు అమ్మరాదని వారు హెచ్చరికలు జారీ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలైనా ఉక్కుపాదం మోపుతామని వారు పేర్కొన్నారు. వారి వెంట పోలీసు సిబ్బంది వున్నారు.

దొమ్మి కేసులో 24 మంది అరెస్ట్

- రిమాండ్‌కు తరలింపు

యాడికి, మే 25 ప్రభాతవార్త

మండలంలోని కోనఉప్పలపాడు గ్రామంలో ఈ నెల 13వతేదీన సార్వత్రిక ఎన్నికల సందర్భంలో జరిగిన అల్లర్ల కేసుకు సంబంధించి 24 మందిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా ఇరువురు పరారైనట్లు డిఎస్‌పి జనార్ధన్‌నాయుడు, సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ కేసులో పది మందిని ఇంతకు మునుపే ఒక్కొక్కరికి 50 వేల రూపాయల సొంత పూచికత్తుపై బైండోవర్ చేసినట్లు ఆ చర్యలు అమలయ్యేలా నోటీసు కూడా ఇచ్చినట్లు సిఐ తెలిపారు. జిల్లా ఎస్‌పి గౌతమిశాలి, డిఎస్‌పి జనార్ధన్‌నాయుడు ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు, ప్రజల శాంతిభద్రతలను కాపాడడమే తమ లక్ష్యమని సిఐ పేర్కొన్నారు.

.... అది వైఎస్ఆర్‌సిపి వైపే..!

మొదటిపేజీ తరువాయి...22కు పైగా ఎంపి స్థానాలు గెలవబోతున్నామని చేసిన ప్రకటనతో తెలుగుదేశంపార్టీ వాళ్ల గుండెలు పగిలిపోయాయి అని వ్యాఖ్యానించారు. జూన్ 9 ఉదయం 9:38 గంటలకు విశాఖపట్నం రుషికొండలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు అని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబూ నీకు నిజంగా ప్రజల పట్ల విశ్వాసం ముంటే ఎన్ని సీట్లు గెలుస్తావో చెప్పు, తెలుగుదేశం పార్టీ శ్రేణులను మభ్య పెడుతున్నావు, అమాయకులు, తెలియని చాలా మంది కమ్మవాళ్లు గత ఎన్నికల్లోనూ పందేలు కాసి డబ్బులు పోగొట్టుకున్నారు. ఈ సారి కూడా నువ్వు వస్తావనే భ్రమలో వారు రూపాయికి రూపాయిన్నర పెట్టుకుంటామని చాలా చోట్ల చెబుతున్నారంట, కులానికి కులం చేటు, నీళ్లకు పాచి చేటు అంటారు, కమ్మ కులానికి చంద్రబాబు చేటు అని ఎంపి గోరంట్ల మాధవ్ ఆరోపించారు. రాష్ట్రంలో అనేక మంది యోధులు కమ్మకులంలో ఉన్నారు. దర్మంగా బతికేవాళ్లు, మ ంచి క్రేజ్ ఉన్న పొలిటీషియన్లు ఉన్నారు. వారందరినీ తొక్కి పెట్టింది చంద్రబాబునే అని రాజకీయంగా సమాన హక్కు కల్పించింది ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి. రాజకీయ అజ్ఞాని ఆయన తన కుమారుడిని డామినేట్ చేస్తారనే ఉద్దేశ్యంతోనే అనేక మంది క్రేజీ ఉన్న మ్మ వాళ్లకు చంద్రబాబు టికెట్ ఇవ్వలేదన్నారు.

పల్నాలదులో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణరెడ్డి దౌర్జన్యం చేస్తున్నాడంటునన బూత్‌లో ఎందుకు రిపోలింగ్‌కు ఆదేశించడం లేదు. తెలుగుదేశం పార్టీ వాళ్లు రిగ్గింగ్ చేసుకోవడంతోనే రీ పోలింగ్‌కు ఆదేశించడం లేదనేది అర్థమవుతోంది. ఎన్నికల కమిషన్ కూడా న్యాయబద్దగా, చట్టబద్దంగా, ధర్మబద్దగా లేదనేది ఈ ఘటన ద్వారా తెలుస్తోంది. మరో 11 చోట్ల ఇలాంటి ఘటనలే జరిగాయంటున్నారు. మరి ఎందుకు అక్కడ రీ పోలింగ్ చేయడం లేదో ఈసి చెప్పాలన్నారు. సీసట్లులేనిచంద్రబాబు, ఓట్లు లేని బిజెపి, ఈ రెండు లేని జనసేనను ఎందుకు కలుపుకున్నాడో అందరికీ తెలుసు. పోల్ మేనేజ్‌మెంట్‌లో వారు గందరగోళం చేయగలుగుతారనే ఉద్దేశ్యంతోనే వారితో జతకట్టావు, వారిద్వారానే అధికార యంత్రాంగాన్ని మార్పించావన్నారు. సూర్యుడిని, చంద్రుడిని, సత్యాన్ని తాత్కాలికంగా ఆపగలుగుతారేమోకాని పూర్తిస్థాయిలో ఆపలేరు, జూన్ 4 తర్వాత కచ్చితంగా జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ప్రమాణం చ ఏయబోతున్నారు. తెలుగుదేశం పార్టీ బిజెపి, జనసేన చేస్తున్న గందరగోళం, హడావుడికి వైఎస్ఆర్‌సిపి శ్రేణులు ఎవరూ రెచ్చిపోవద్దన్నారు.

కారు - ద్విచక్రవాహనం ఢీ

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలాజీనాయక్, సుశీలబాయి

నల్లచెరువు, మే 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి డాబా సమీపంలోని 42వ జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న కారు - ద్విచక్రవాహనం ఢీ కొనడంతో ద్విచక్రవాహన దారులకు తీవ్రగాయాలు అవ్వడం జరిగింది. వీరిని చికిత్స నిమ్మిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు మండల పరిధిలోని బాలేపల్లి తండాకు చెందిన బాలాజీ నాయక్, సుశీల బాయిగా గుర్తించారు. స్థానిక ఎస్సై కెయం లింగన్న తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్ళి కేసు నమోదు చేసుకోవడం జరిగింది.

టపాసులు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న టపాసులు చూపుతున్న ఎస్ఐ

పుట్లూరు, మే 25 ప్రభాతవార్త

పుట్లూరు మండల కేంద్రంలోని సూర్యనారాయణరెడ్డి అనే వ్యక్తి వద్ద నుండి శనివారం దాదాపు 10 వేల రూపాయల విలువ చేసే టపాసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా టపాసులు విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు దాడులు జరిపి అతని వద్ద నుండి టపాసులను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా సయ్యద్ అశ్వక్ పాషా S/o ఎస్.వలి బాషా, 11/215, నసరుద్దీన్ వీధి, తాడిపత్రి, అనంతపురం జిల్లా 515411 నందు నివసిస్తున్న సయ్యద్ అశ్వక్ పాషా తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లెమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : SYED ASHVAK PASHA
SY NO: 756D,756E, 756F, Total :121 Sq.Yards
The property is situates in TADIPATRI mandal with the following particulars.
DOC NO: 1064/2021
East: ప్లాటు నెం: 54, South: 20 అడుగుల రోడ్డు, West : ప్లాటు నెం 52, North: 30 అడుగుల రోడ్డు

C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా మాదిగ పెద్దిరాజు S/o మాదిగ రాముడు, 3/360-A, గనీవాలి ప

04ATP13_04ATP13.qxd 25-05-2024 PM 10:29 Page 1

ముగిసిన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవ వేడుకలు

- ఘనంగా పుష్పయాగం, శయనోత్సవ వేడుకలు

ధర్మవరం రూరల్, మే 25 ప్రభాతవార్త

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

పట్టణంలోని బ్రహ్మణ వీధిలో వెలసి ఉన్న శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి వారి బ్రహ్మోతవ వేడుకలు నేటితో ముగిశాయి. ఈ నెల 15వ తేదీ నుంచి 25వ తేది వరకు 11 రోజులపాటు స్వామివారి వివిధ అలంకరణ రూపాల్లో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈఓ వెంకటేషులు, ఉభయ దాతలు, అర్చకులు, రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మణ్యం, సభ్యులు ద్వారా అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల వేడుకల్లో 11వ రోజు శనివారం రాత్రి అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భానుప్రకాష్, చక్రధర్ వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ పుష్పయాగము, సయనోత్సవము (ఏకాంత సేవను) పురస్కరించుకొని స్వామివారికి తొలి పూజలు సాంప్రదాయ పద్ధతిలో ఉదయం పుష్పయాగం, అర్చకులు సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రకాల పొలాలతో ఉత్సవ విగ్రహాలకు వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు నడుమ పూజలు నిర్వహించారు. 7 గంటలకు స్వామివారికి షయనోత్సవ, ఏకాంత సేవను అమ్మవారికి చీర, సారే పసుపు, కుంకుమను సమర్పించారు. స్వామివారికి సేద తీర్చడానికి ఏకాంత సేవను ఏర్పాటు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవ పీఠం మీద స్వామి వారిని పవళింపు సేవలో ఉండడం జరిగిందని అర్చకులు తెలిపారు. రథోత్సవం వేడుకల్లో నలుమూలల నుంచి కృపకు పాత్రులైన భక్తజనులకు బ్రహ్మోత్సవ వేడుకల్లో స్వామివారికి సహకరించిన దాతలకు ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

సబ్సిడి వేరుశనగ విత్తనాల కోసం రైతుల ఎదురు చూపులు

- సరిపడా విత్తనాలు అందేనా..

గుడిబండ, మే 25 ప్రభాతవార్త

విత్తనాలను విత్తనడానికి భూమిని సిద్ధం చేస్తున్న రైతన్న

మండల వ్యాప్తంగా ఇటీవల విస్తారంగా వర్సాలు కురవడంతో రైతులు తమ పొలాలను చదును చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో మండలంలో ప్రధాన పంట అయిన వేరుశనగ పంటను సాగు చేయడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. అందుకోసం ప్రభుత్వం అందించే సబ్సిడి వేరుశనగ కాయల కోసం మండలంలోని రైతులు ఎదురుచూస్తున్నారు. కావున ప్రభుత్వ యంత్రాంగం స్పందించి సకాలంలో రైతులకు విత్తన వేరుశనగ అందే విధంగా చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు కోరుతున్నారు. మండలానికి దాదాపు రెండు వేల క్వింటాళ్ల విత్తన వేరుశనగ కాయలు అవసరం కాగా వ్యవసాయ అధికారులు రైతులకు సరిపడా వేరుశనగ కాయలను ఎంత వరకు అందిస్తారో ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి వీర నేష్‌ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ.. మండలానికి అవసరమైన విత్తన వేరుశనగ కాయల కోసం నమోదు ప్రక్రియ ప్రారంభమైందని రైతులకు ఎంత వేరుశనగ విత్తన కాయలు అవసరమవుతుందో ఉన్నతాధికారులకు నివేధికను అందజేస్తామని అందుకు అనుగుణంగా రైతులకు ఈ నెల 29వ తేది నుంచి విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేస్తామని తెలిపారు.

అల్జస్ట్ కంపెనీకి ఎంపికైన 26 మంది శ్రీ సత్యకృప మహిళా కళాశాల విద్యార్థినీలు

ధర్మవరం రూరల్, మే 25 ప్రభాతవార్త

ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

పట్టణంలోని శ్రీ సత్యకృప మహిళా డిగ్రీ కళాశాలలో అల్జస్ట్ కంపెనీ వారు ప్రస్తుతం కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ లకు కంపెనీవారు డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో 100 మంది విద్యార్థులు పాల్గొనగా 26 మంది ఎంపిక కావడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ పెద్దిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు డిగ్రీ చదువుకుం టూ.. విద్యార్థినీలు కంపెనీ డ్రైవ్‌లో పాల్గొనడం ఎంతో ఉపయోగమని, ఎంపికైన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ఎంపిక కాకుండా డ్రైవ్‌లో పాల్గొన్న వాటికి అనుభవం వస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థులందరూ చక్కటి చదువును చదువుతూ ఇలాంటి కంపెనీల ఇంటర్వ్యూలకు పాల్గొంటే మంచి నైపుణ్యం, అనుభవం వస్తుందని భవిష్యత్తులో మరిన్ని పోటీలకు ఈ అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం ఎంపికైన విద్యార్థినీలను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది తరుణ్‌కుమార్, నాగేంద్ర పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ రద్దు పరచండి.. వాస్తవాలు పరిశీలించి న్యాయం చేయండి

పెనుకొండ, మే 25 ప్రభాతవార్త

పత్రాలను చూపుతున్న రాజశేఖర్

అక్రమంగా చేసిన రిజిస్ట్రేషన్ రద్దు పరచి వాస్తవాలను పరిశీలించి న్యాయం చేయండి పెనుకొండ మండల కురుబవాండ్లపల్లికి చెందిన రాజశేఖర్ అధికారులను వేడుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. బాధితుడు మాట్లాడుతూ.. ఎర్రమంచి పొలం సర్వే నెంబర్ 333-1లో 3.92 ఎకరాలు, సర్వే నెంబర్ 334-1లో 1-05 ఎకరాల పొలం ఉందన్నారు. ఈ భూమిని రేగాటి రాజన్న తన క ఉమార్తె రేగాటి గంగమ్మ కిచ్చారన్నారు. రేగాటి గంగమ్మకు ఇద్దరు కుమారులు పెద్ద వరదప్ప, చిన్న వరదప్పలన్నారు. ఈ భూమిలో ఇద్దరికీ సరిభాగం ఉన్నదని వివరించారు. గతంలో గ్రామ పెద్దల సమక్షంలో అన్నదమ్ములు నోటీమాట ద్వారా సమానంగా పంటలు వేసుకుని జీవనం చేస్తూ ఉ ండేవారని తెలిపారు. ఈ నేపథ్యంలో పెద్ద వరదప్ప 2021 సంవత్సరంలో మరణించారని అనంతరం పెద్ద వరదప్ప కుమారుడు నాగార్జున ఆ భూమికి మాకు ఎటువంటి సంబంధం లేదని అక్రమంగా రెవెన్యూ రికార్డులలో మార్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై హై కోర్టులో కేసు విచారణలో ఉందని రెవెన్యూ రికార్డులను మార్చకుండా ఉండేందుకు తహశీల్దార్ కార్యాలయంలో పలు మార్లు ఫిర్యాదు చేశామని అతను తెలిపారు. సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో రెడ్ మార్క్ వేశారని రిజిస్ట్రర్ రద్దు పరిచి కోర్టు ఉత్తర్వులు వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్లుకాని ఇతర కార్యక్రమాలు చేయాలని అతను అధికారులను కోరారు.

పరిపాలనాదక్షుడు దార్శనికుడు రైతు బాంధవుడు సర్ థామస్ మన్రో

- నేడు 263వ జయంతి - డా.యం.సురేష్‌బాబు, అధ్యక్షులు, గౌతమ్ బుద్ధ అభివృద్ధి సమాఖ్య

సర్ థామస్ మన్రో

అనంతపురం, మే 25 ప్రభాతవార్త బ్యూరో

వ్యాపారులుగా వచ్చి మన దేశంలో స్థిరపడి దేశాన్ని దోచుకున్నారు ఆంగ్లేయులు. వారిలో అధిక సంఖ్యాకులు అవినీతిపరులు, అక్రమార్జనపరులు, అహంకారులు, ప్రజల పట్ల ఏ మాత్రం అభిమానం లేనివారు, కారు చీకట్లలో వెలుగురేఖలవలె కొందరు నిజంగా మనదేశాన్ని ప్రజలను ప్రేమించారు. మన సంస్కృతి పట్ల గౌరవంతో వ్యవహరించారు. ప్రధానంగా తెలుగు ప్రజలు మరువరాని తెల్లదొరలలో అగ్రగణ్యుడు సర్ థామన్ మన్రో. రాయలసీమ వాసులకు ఆపద్బాంధవుడు మన్రో. ప్రజల పట్ల నిజాయితీతో కూడిన సానుభూతిగల సునిశిత మేధావి అని కార్ల్ మార్క్స్ చే ప్రశంసలందుకున్న పరిపాలకుడు సర్ థామస్ మన్రో గ్లాస్గోలో 27 మే 1761న గ్లాస్వేటియన్ వ్యాపారి అలెగ్జాండర్ మున్రోకు జన్మించాడు. థామస్ తాత ఒక టైలర్, అమెరికన్ పొగాకులో పెట్టుబడుల ద్వారా అభివృద్ధి చెందాడు. బ్యాంక్ క్లర్క్‌గా పనిచేసిన తర్వాత, అలెగ్జాండర్ మున్రో కుటుంబం తమ వారసత్వ పొగాకు వ్యాపారంలో చేరాడు, కానీ అమెరికన్ రివల్యూషనరీ వార్ సమయంలో పొగాకు వ్యాపారం కుప్పకూలడంతో తీవ్రంగా నష్టపోయాడు. ఈయన తల్లి మార్గరెట్ స్కార్క్, ఎడిన్‌బరో విశ్వవిద్యాయలంలో శరీర నిర్మాణ శాస్త్రంలో ఇతని సోదరి విలియంస్టార్క్స్ పని చేశారు. థామస్ గ్లాస్గో విశ్వవిద్యాలయంలో చదువుకున్నాడు. పాఠశాలలో ఉన్నప్పుడు థామస్‌గొప్ప ధైర్యశాలి, స్థితప్రజ్ఞుడుగా ధైర్యం నిగ్రహం కలిగిన వ్యక్తి. సహజంగా దృఢమైన శరీర చట్రంలో ఉండడంతో, అతను అథ్లెటిక్ వ్యాయామాలలో తన పాఠశాల సభ్యులందరినీ అధఙగమించాడు. ముఖ్యంగా బాక్సర్‌గా ప్రసిద్ధి చెందాడు. భారతీయులు తెలుగు, ఇంగ్లీష్ భాషలు నేర్చుకొని ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి వీలుగా జిల్లా తాలూకా స్థాయిలో పాఠశాలలు నెలకొల్పారు. 1805 నాటికే మన్రో తెలుగు వ్రాయడం, చదవడం నేర్చుకొన్నాడు. రాయలసీమ రైతులతో ఆయన తెలుగులో మాట్లాడేవారు. తన క్రింది అధికారులు కూడా విధిగా తెలుగులోనే వ్యవహరించాలని ఆదేశించారు. సిపి.బ్రౌన్ ఆయన మాటలనెంతగానో గౌరవించేవాడు. మన్రో 1820 జూన్ 8వ తేదిన మద్రాస్ గవర్నర్‌గా తిరిగివచ్చాడు. అతడు పాలించిన ఏడు సంవత్సరాలు రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కృషి చేశాడు. ఇతడు కర్నలు జిల్లాలో పర్యటిస్తూ కలరావ్యాధి సోకి 1827, జులై 6వ తేదిన మరణించాడు.

ఆదేశాలిచ్చారు..అజ్ఞాతం వీడారు..!



తిలగొచ్చిన కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి, మే 25, ప్రభాతవార్త:

తాడిపత్రిలో ఎన్నికల అల్లర్ల ఘటన తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిన కేతిరెడ్డి పెద్దారెడ్డి 12 రోజుల అనంతరం హైకోర్టు ఆదేశాలతో శనివారం అజ్ఞాతం వీడారు. అనంతపురంలోని తనకు సంబంధించిన భవనంలో జిల్లాలోని పార్టీ ప్రముఖులతో సమావేశమై తాజా పరిస్థితులపై చర్చించినట్లు తెలుస్తోంది. తాడిపత్రిలో అడుగు పెట్టకూడదనే హైకోర్టు ఆదేశాలతో అనంతపురంలో అడుగుపెట్టిన ఆయన వెంట నలుగురు అనుచరులు మాత్రమే ఉన్నారు. లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన ఏజెంట్ల నియామకాలపైనా, తాడిపత్రి అల్లర్ల తర్వాత తన ఇంటిలో చోటు చేసుకున్న పరిణామాలపై ఎలా స్పందించాలి, ఈసీకి ఫిర్యాదు చేసే విషయంపైనా, కోర్టును ఆశ్రయించడం పైనా పార్టీ ప్రముఖులతో చర్చించినట్లు తెలుస్తోంది. మీడియాను, తన అనుచరులను కలవడానికి, కేసుకు సంబంధించిన విషయాలను మాట్లాడటానికి ఆయన ఇష్టపడలేదని ఆయన అనుచరులు పేర్కొన్నారు.

సబ్ జైలు తనిఖీ చేసిన జిల్లా జడ్జి

సబ్ జైలును తనిఖీ చేస్తున్న జిల్లా జడ్జి

కళ్యాణదుర్గం టౌన్, మే 25 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం సబ్ జైలును శనివారం అనంతపురం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి శ్రీనివాస్ కళ్యాణదుర్గం సబ్ జైలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ జైలులో బ్యారెకులు, వంటగది, టాయిలెట్లు, స్టోర్ రూము, 8కార్టులు తనిఖీ చేశారు. అనంతరం ఖైదీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఖైదీలకు న్యాయ సహాయం చేస్తామని తగిన దరఖాస్తు చేసుకొని తమ దృష్టికి తెస్తే పరిశీలన చేస్తామని తెలిపారు. ఖైదీలు ఏ పరిస్థితులలో సబ్ జైలులో ఉన్నారని, ఎన్నిరోజుల నుంచి సబ్ జైలులో ఉన్నారని రావటానికి కారణాలు పరిస్థితులపై ఆరాతీశారు. ఈ కార్యక్రమానికి న్యాయవాధులు సబ్‌జైలు సూపరింటెండెంట్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కమనీయం... శ్రీనివాసుని కళ్యాణం

- 12ఏళ్ల బాలికతో శ్రీనివాసునికి కళ్యాణోత్సవం - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు , ప్రత్యేక అలంకరణలో ఉన్న ప్రసన్న వెంకటరమణస్వామి

రాయదుర్గం, మే 25 ప్రభాతవార్త:

పట్టణంలోని కోటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కళ్యాణోత్సవం కన్నులకు కమనీయంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న ప్రసన్న వెంకటరమణస్వామి వారికి ఉదయాన్నే సుప్రభాతసేవ, గంగపూజ, వస్త్రఅలంకరణ, పుష్పఅలంకరణ, ఆకుపూజ, కుంకుమార్చన, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ అర్చకులు ఉదయం 11గంటలకు స్వామివారి కళ్యాణోత్సవాన్ని అత్యంత కమనీయంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని బళ్ళారి రోడ్డులో ఉన్న మార్కేండయ్య దేవాలయం నుండి పెళ్లికూతురు(12ఏళ్ల బాలిక)ను మేళతాలత మధ్య స్వామివారి ఆలయం వరకు భారీ ఊరేగింపు చేపట్టారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ఆ బాలికతో వేదమంత్రోచ్ఛరణ మధ్య కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తుల సమక్షంలో శ్రీదేవి, భూదేవిలతో పాటు బాలికతో వెంకటేశ్వరుడి ఉత్సవ విగ్రహంతో కళ్యాణం చేయించారు. ఆలయ కమటి అద్యక్షుడు పాలాక్షిరెడ్డి, దేవాదాయశాఖ కార్యనిర్వాహణ అధికారి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేసి కళ్యాణోత్సవాన్ని త్యంత వైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర,కర్ణాటక తదితర ప్రాంతాల నుండి వందలాది మంది భక్తులు హాజరై స్వావారి కళ్యాణోత్సవాన్ని తిలకరించారు.

915 మందికి మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా విధుల కేటాయింపు

- డిఆర్‌ఓ కొండయ్య

ర్యాండ మైజేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న డిఆర్‌ఓ కొండయ్య

శ్రీసత్యసాయిజిల్లా, మే 25, ప్రభాతవార్త ప్రతినిధి:

మొదటి విడత ర్యాండమేజేషన్ ప్రక్రియ ద్వారా 915 మందికి ఎన్నికల కౌంటింగ్‌కు విధులు కేటాయించడం జరిగిందని శ్రీసత్యసాయి జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య తెలియజేశారు. శనివారం కలెక్టరేట్‌లోని ఎఐఐసి హాలు నందు నిర్వహించన కార్యక్రమంలో ఐటి నోడల్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, నెట్‌వర్క్ ఇంజనీర్ ఎన్.విజయ్‌కుమార్, టెక్నికల్ అసోసియేషన్ (ఐటి) ఎం.రవికృష్ణ, ఈడిఎం హరీష్‌కుమార్, టెక్నికల్ అసోసియేషన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ నిర్ణయించిన మేరకు సిబ్బందికి నియామక ఉత్తర్వులను సంబంధిత తహశీల్దార్‌ల ద్వారా అందివ్వడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ సిబ్బందికి ఆయా నియోజకవర్గ స్థాయిలో సంబంధిత రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి శిక్షణను కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణా తరగతులకు గైర్హాజరైన సిబ్బందిపై ప్రజా ప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, 3వ ర్యాండమైజేషన నిర్వహించి ఏఏ టేబుల్‌లో కౌంటింగ్ నిర్వహించాలో తెలపడం జరుగుతుందన్నారు.

గరుడ వాహనంపై ఊరేగుతున్న శ్రీనివాసుడు

భక్తులను నృత్యాలతో ఆకట్టుకున్న శ్రీ కళారాధన ఇన్స్టిట్యూట్ మహిళలు

చిన్నారి పెళ్లి కూతురుతో సహా గరుడ వాహనంలో దర్శనం ఇస్తున్న శ్రీనివాసుడు

రాయదుర్గం, మే 25 ప్రభాతవార్త:

ప్రసన్న వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామివారి కళ్యాణోత్సవం అనంతరం సాయంకాలం 6గంటలకు శ్రీనివాసుడు శ్రీదేవి, భూదేవి సమేత చిన్నారి పెళ్లికూతురుతో సహా గరుడ వాహనంపై రాయదుర్గం ప్రజలకు దర్శనం అందించారు. ఈ ఊరేగింపు ఆలయం నుండి తేరుబజార్ మీదుగా వినాయకసర్కిల్ తదితర ప్రాంతాల్లో మేళతాళలతో భారీగా సాగింది. ఈ ఊరేగింపులో శ్రీ కళారాధాన ఇన్స్టిట్యూట్ నృత్య కళాకారులు నిత్యాలు చేస్తూ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఊరేగింపులో నృత్యాలు చేస్తున్న మహిళలు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

మృతి చెందిన సంతోష్

హిందూపురం టౌన్, మే 25 ప్రభాతవార్త

హిందూపురం రైల్వేస్టేషన్‌లో శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. హిందూపురం నుండి బెంగుళూరు వెళ్లే ప్యాసింజర్ రైలులో శవమై కనిపించాడు. రైల్వే ఎస్ఐ బాలాజీనాయక్ తెలిపిన వివరాల మేరకు మృతుని వద్ద ఆధారాలు సేకరించగా పేరు సంతోష్ అని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని వద్ద వున్న ఆధారాలు సేకరించి దొరికిన ఫోన్‌నెంబర్‌కు ఫోన్ చేయగా బంధువులు ఎవరు ఇంతవరకు రాలేదని తెలిపారు.

గాలివాన బీభత్సం

-కూలిన వక్కచెట్లు, విరిగిన విద్యుత్ స్తంభాలు

గాలివాన బీభత్సానికి విరిగిన విద్యుత్ స్తంభాలు, కూలిన వక్క చెట్లు

అమరాపురం, మే 25 ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ గాలివాన బీభత్సానికి వక్కచెట్లతో పాటు రోడ్డుకు ఇరువైపులా వున్న చెట్లు నేలకొరగడంతో పాటు విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. తుమ్మదేపల్లి ఫీడర్‌కు వెళ్లే ఆరు విద్యుత్ స్తంభాలు అమరాపురం వద్ద పడిపోవడంతో పాటు కారు పైన విద్యుత్ స్తంభం పడిన సంఘటన చోటు చేసుకుంది. హులుకూరు గ్రామంలో నాగేంద్రప్ప తోటలో వక్క చెట్లు నేలకూలాయి. అదేవిధంగా బసవనపల్లి, చిట్టనదుకు తదితర గ్రామాల్లో కూడా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా ప్రజలు ఇబ్బందులను గమనించి రాత్రికి రాత్రి ట్రాన్స్‌కో ఏఇ సిద్ధేశ్వర లైన్‌మెన్లు నాగరాజు, గోవింద్, రాము, వెంకటరాజు, మధు, మహాలింగప్పలను అప్రమత్తం చేసి విద్యుత్ ప్రమాదం లేకుండా చూడడంతో పాటు తక్షణం రంగంలోకి దిగి విద్యుత్ లైన్ల సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఏఇ సిద్ధేశ్వర మాట్లాడుతూ విరిగిన విద్యుత్ స్తంభాల స్థానంలో రెండు రోజుల్లోపు కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

బాల్య దశ నుంచే క్రమశిక్షణ మెలుకువలు పాటించాలి....

గుమ్మఘట్ట, మే 25 ప్రభాతవార్త:

చిన్నారులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం...

బాల్య దశ నుంచే చిన్నారులకు క్రమశిక్షణ మెలుకువలు పాటించాలని పి.జాన్‌పాల్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఎస్.కొత్తపల్లి గ్రామంలో షాలేమ ప్రార్థన మందిరంలో ప్రత్యేక చిన్నారుల స్పెషల్ వీబీఎస్ కార్యక్రమాన్ని దేవుని కృపలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలుడు నడవవలసిన త్రోవను వానికి నేర్పుము పెద్దవాడైనప్పుడు అందులో నుండి తొలగిపోడు అని యేసుక్రిస్తు దేవుడు బోదనలు పరిశుద్ధ గ్రంథములో పొందు పరిచాడన్నారు. చిన్నారులు, బాల్య దశ నుండి మంచి తనము, తల్లి దండ్రులను సన్మానించడం, పెద్దలకు లోబడి ఉండడము వంటి లక్షణములు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. మంచి ఆత్మీయ కథలు, డ్రాయింగ్‌క్రాఫ్ట్ వంటి విషయాలను వీబీయస్ స్పెషల్ పేసిలెటర్స్, పిలిప్పి, దీవెనగార్లు, వివరించారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందించారు. చిన్నారులు ఎంతో ఆనందముతో దేవునిలో గడిపారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి పి.జాన్సన్, చిన్నారులు, సంఘ స్తులు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర రైల్వే దొంగ అరెస్టు

ధర్మవరం రూరల్, మే 25 ప్రభాతవార్త

దొంగను చూపుతున్న పోలీసులు

అంతరాష్ట్ర రైల్వే దొంగను అరెస్టు చేసినట్లు రైల్వే జిఆర్‌పి సిఐ నాగరాజు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. ముద్దాయి సాబన్న తండ్రి వెకటప్ప లేట్ స్వగ్రామం యాదగిరి ప్రస్తుతం గంగా పరమేశ్వరి కళ్యాణ మండపం దగ్గర యాదగిరి టౌన్‌లో నివశించే వారని తెలిపారు. యాదగిరి జిల్లా కర్ణాటక రాష్ట్రానికి చెందిన నివాసి ఇతను అని, యాదగిరి రైల్వే స్టేషన్‌లో రైలు ఎక్కి యశ్వంతపూర్ వరకు వయా గుంతకల్లు అనంతపురం ధర్మవరం హిందూపురం మీదుగా రైళ్లలో తరచూ ప్రయాణం చేసే వాడని తెలిపారు. రైళ్లలో అజాగ్రత్తగా అప్రమత్తంగా లేకుండా, నిద్రిస్తే విలువైన వస్తువులను తీసుకెళ్తున్న ప్రయాణికులే లక్ష్యంగా వారి వద్దగల విలువైన సెల్‌ఫోన్లు ఇతర వస్తువులు అదును చూసి దొంగిలిస్తూ వాటిని అమ్మి సొమ్ము చేసుకుని, తన జలసాలకు ఖర్చు చేసేవాడు అని తెలిపారు. ఈ మధ్య కాలంలో జరిగిన ధర్మవరం ఆర్‌పిఎఫ్‌కు సంబంధించి రెండు దొంగతనం కేసులకు సంబంధించిన విచారణ చేయు క్రమంలో దొంగ గురించి ధర్మవరం రైల్వే ఇన్స్‌పెక్టర్ నాగరాజుకు వచ్చిన కచ్చితమైన సమాచారం ఆధారంగా ధర్మవరం ఆర్‌పిఎస్ఐ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టీంను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ధర్మవరం ఆర్‌పిఎఫ్‌వారి సహకారంతో శుక్రవారం దొంగనుఅరెస్టుచేసి, గుంతకల్లు రైల్వేపోలీస్‌స్టేషన్, ధర్మవరం రైల్వేపోలీస్‌స్టేషన్‌కు సంబంధించి దొంగతనం కేసులలో దొంగలించబడిన 1,55,000విలువగలసెల్‌ఫోన్లు, ఇతరవిలువైన వస్తువులను రైల్వేఇన్స్‌పెక్టర్ సూచనల మేరకు ధర్మవరం ఆర్‌పిఎస్ఐ వెంకటేశ్వర్లు తన సిబ్బంది సాయంతో దొంగను అరెస్టు చేసి రికవరీ చేసి రిమాండ్‌కు పంపారు. ఇదే ముద్దాయి మీద బెంగుళూరు జిఆర్‌పి స్టేషన్‌లో కూడా మరో 5 దొంగతనం కేసులు ఉన్నట్లు తెలిపారు. రైళ్లలో ప్రయాణం చేయు ప్రయాణికులు తను వద్ద విలువైన వస్తువులను తీసుకెళ్లు సమయంలో తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైల్వే ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.